క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



అడ్డాకుల: మండలంలోని కందూర్‌కు చెందిన 12మంది నిరుపేదలకు పింఛన్లు మంజూరు కాకపోవడంతో జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి బాసటగా నిలిచారు. గ్రామానికి చెందిన శాంతమ్మ, జములమ్మ, బాలకిష్టమ్మ, పెద్దింటి నారాయణ, ఆకుల రాములు, జెల్లి సాయమ్మ, జంగం మణెమ్మ, అప్పన్నపల్లి లక్ష్మి, రాములు, రామచంద్రి, నారాయణ, బాలకిష్టయ్యలకు పింఛన్ మంజూరు కాకపోవడంతో శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి వారికి అండగా నిలిచారు. ఒక్కొక్కరికి నెలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థికసాయం చేస్తానని ముందుకు వచ్చి రూ.12వేలను వారికి అందజేశారు. వారందరికీ పింఛన్లు మంజూరయ్యే వరకు ప్రతి నెలా ఆర్థిక సాయం అందజేస్తానని జెడ్పీటీసీ ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీకాంత్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆందోళనలు ఉధృతం చేస్తాం

నవాబుపేట: తమ డిమాండ్లు సాధించేదాక పోరాటం ఆగదని, ఈనెల 17 నుంచి ఆందోళన బాట పడుతున్నట్లు వీఓఏల సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో విఓఏల సంఘం ఆధ్వర్యంలో తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేడ్కర్ విగ్రహానికి అందించారు. కార్యక్రమాల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష, ప్రధాన కార్యదర్శి ముస్తఫా, నాయకులు అనిత, సాయిలు, రాములు, జయమ్మ, బీమయ్య తదితరులు ఉన్నారు.

రాయితీ బస్ పాస్‌మేళా

జడ్చర్ల టౌన్: స్థానిక న్యూబస్టాండ్ ఆవరణలో శుక్రవారం దివ్యాంగుల కోసం బస్‌పాస్ మేళా నిర్వహించారు. మేళాను టీఎస్‌ఆర్టీసీ ఉమ్మడి జిల్లా డిప్యూటీ ఆర్‌ఎం సత్యనారాయణ ప్రారంభించారు. ఆర్టీసీ ద్వారా అందిస్తున్న రాయితీ బస్‌పాస్‌ల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేళా ఇన్‌చార్జ్ శేఖర్‌రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన పాదయాత్ర

జడ్చర్ల టౌన్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ ఎస్సీ కళాశాల బాయ్స్ హాస్టల్ విద్యార్థులు సందీప్, లక్ష్మీనారాయణ, సునీల్‌కుమార్, అనీల్‌కుమార్‌లు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండల కేంద్రంలో ముగిసింది. పాదయాత్రతో వచ్చిన వారిని హౌజింగ్‌బోర్డు కాలనీ వద్ద స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు కరాటే శ్రీను, మోహన్‌రాజ్, బాల్‌రాజ్, భీంరాజ్‌లు స్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి యాత్ర ముగించారు.

దుస్తుల అందజేత



అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేటలో నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని దుస్తులను పంపిణీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మసీదులో ప్రార్థనల అనంతరం నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రంజాన్ దుస్తులను మండల కోఆప్షన్ సభ్యుడు మదీనా జమీర్ అందజేశారు. కార్యక్రమంలో సత్తార్, డాక్టర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింకు పండ్లు పంపిణీ

జడ్చర్ల: రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అన్ని మసీదులలో పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా పండ్లు పంపిణీ చేసినట్లు ముడా డైరెక్టర్ ఇమ్ము తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దానీష్, మాలిక్ ,మసియొద్దీన్ పాల్గొన్నారు.

దేశ సమైక్యత కోసం పోరుయాత్ర

మరికల్: దేశ సమైక్యత కోసం సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం పోరుయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ దేశ ప్రజాస్వామిక హక్కులు, ప్రజాతంత్ర వ్యవస్థ నిర్మాణం కోసం మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు కాస్త ఊరటగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలికే వరకు పోరుయాత్ర ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాసన్న, నర్సములు, రఘు, భానుచందర్, శ్రీనివాసులు, బాలకిష్ట, ఆంజనేయులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ వితరణ

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ గ్రామ క్రీడాకారులకు శుక్రవారం ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను బహుకరించారు. ఏటా వేసవి సందర్భంగా క్రీడలను ప్రోత్సహించడానికి చేపట్టే కార్యక్రమంలో భాగంగా తొలి కిట్‌ను అందించినట్లు వారు తెలిపారు.

అందరివాడు అంబేడ్కర్



మిడ్జిల్‌లో..



రాజాపూర్‌లో..



నవాబుపేట మండలం కొల్లూర్‌లో..



తాటికొండలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని.. ఏ ఒక్క కులమో, మతానికి సంబంధించి ఆయన తన జీవితాన్ని త్యాగం చేయలేదని.. అందరికీ సమాన హక్కులు, ఆర్థికాభివృద్ధి, రాజ్యాధికారం సాధనే ధ్యేయం కృషి చేసిన మహానుబావుడని పలువురు వక్తలు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు పాడుపడుదామని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అన్నారు. జెడ్పీ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలక్టర్ కె.సీతారామారావు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనంలో నివాళులర్పించారు. దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం తెలంగాణలోని హైదరాబాద్‌లో ఆవిష్కరించడం మనందరి గొప్పతనమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. పీయూ పరీక్షల నియంత్రణాధికారి డా.రాజ్ కుమార్ పాలమూరు యూనివర్సిటీలో నివాళులర్పించారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



జెడ్పీ సమావేశ మందిరంలో నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు



అడ్డాకులలో..



బోయపల్లి వార్డులో..



హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు



పాల్కొండలో నివాళులర్పిస్తున్న నాయకులు



దేవరకద్రలో నివాళులర్పిస్తున్న నాయకులు



భూత్పూర్‌లో..



జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో..



కోయిల్‌కొండలో..



రాజాపూర్‌లో..



పాతపాలమూరులో..



పాలమూరు యూనివర్సిటీలో..



మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో..



కందూర్‌లో..

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ.

మహమ్మదాబాద్/గండేడ్: రెండో విడత గొర్రెల పంపిణీపై శుక్రవారం గండేడ్ రైతువేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ మాధవి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య, దేశాయిపల్లి సర్పంచ్ రాఘవేందర్, సల్కర్‌పేట సర్పంచ్ జితేందర్‌రెడ్డి, వెన్నచెడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మేకల, గొర్రెల పెంపకందార్ల చైర్మన్ శాంతన్న యాదవ్, ముడా డైరెక్టర్ సాయిలు యాదవ్, వెంకట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు



హైదరాబాద్ తరలుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మహమ్మదాబాద్/గండేడ్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం గండేడ్ ఉమ్మడి మండల బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంతకు ముందు ఉమ్మడి మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని అయా గ్రామాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాధవి, రాజ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మదాబాద్, గండేడ్ మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు భిక్షపతి, పెంట్యా నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, కోఆప్షన్ సలీం తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: ఎంపీపీ బాల్‌రాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మి, కోఆప్షన్ మెంబర్ మన్నన్, నాయకులు రమణారెడ్డి, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి తదితరులు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, రైతుబంధు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, సర్పంచ్ గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థి ప్రతిభ



ల్యాప్‌టాప్ అందుకుంటున్న ఆమని

జడ్చర్ల టౌన్: ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అంబేడ్కర్ జీవిత చరిత్ర విశేషాలు వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని కళాశాల బాలికల వసతిగృహానికి చెందిన ఆమని అనే విద్యార్థిని ల్యాప్‌టాప్ సాధించిందని వార్డెన్ శ్యామల తెలిపారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్, కమిషనర్ యోగితారాణాలు అభినందించి ల్యాప్‌టాప్‌ను అందజేసినట్లు తెలిపారు. ల్యాప్‌టాప్ సాధించి హాస్టల్ పేరు నిలిపినందుకు జిల్లా అధికారి పాండు, ఏఎస్‌డబ్ల్యుఓ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు.

సల్కర్‌పేటలో వైద్య శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

గండేడ్: మండలంలోని సల్కర్‌పేటలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పరిగి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు టి.రామ్మోహన్‌రెడ్డి తనయుడు రుత్విక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌వీఎస్ సౌజన్యంతో జరిగిన వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురు యువకులు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని 15మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఊషన్న, ఉపసర్పంచ్ చిన్నమ్మ, వెన్నాచెడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎస్ నారాయణ, నాయకులు రామకృష్ణారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, బస్సప్ప, రాజసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పిస్తున్న అధికారులు

జడ్చర్ల టౌన్: చిన్న నిప్పు రవ్వ అని వదిలేస్తే ఘోరమైన ప్రమాదానికి దారి తీయవచ్చని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి ధర్మ అన్నారు. శుక్రవారం మండల ఫైర్‌స్టేషన్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అగ్ని ప్రమాదాల్లో సేవలు అందిస్తూ అమరులైన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించి మాట్లాడారు. 1944 ఏప్రిల్ 14న ముంబాయి విక్టోరియా డాక్‌యార్డులో ఒకనొకకు జరిగిన అగ్ని ప్రమాదంలో 66మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాశారని, నాటి నుంచి ప్రతి ఏటా ఏప్రిల్ 14నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళనకు గురి కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని, సమయస్ఫూర్తి చాలా ముఖ్యమన్నారు. తద్వారా ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చూసుకోవచ్చన్నారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఆస్పత్రులు, భవనాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటీవలే తనిఖీలు పూర్తి చేశామని, నిబంధనలు పాటించని వారికి నోటీసులు ఇస్తూ అమలయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఫైర్ ఆఫీసర్ మల్లిఖార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్‌లో వెలసిన అయ్యప్ప ఆలయంలో శుక్రవారం స్వామివారి జయంతి వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మూల విరాట్ విగ్రహానికి వేద్ర మంత్రోచ్చరణల మధ్య శరణ ఘోషలతో, భజన సంకీర్తనలతో పంచామృతాభిషేకం, ఆవునెయ్యి, తేనే, పుష్పాభిషేకం చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్యం , వైష్ణవి దేవి మాతకు విశేష పూజలను నిర్వహించి మహా మంగళ హారతి చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్, ఓంప్రకాశ్, సంతోష్‌కుమార్, అశోక్, బట్టిబాల్‌రాజ్, శ్రీధర్, శేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.